పాలస్తీనాపై మారణకాండ ఆపాలి

విశాలాంధ్ర-అనంతపురం : పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణకాండ ఆపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పేర్కొన్నారు. సీపీఐ నగర్ సమితి ఆధ్వర్యంలో పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా గురువారం స్థానిక అనంతపురం క్లాక్ టవర్ వద్ద సీపీఐ నగర్ సమితి ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి వర్ధిల్లాలని ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ దారుణ మారణకాండ సాగిస్తుందన్నారు. ఇప్పటివరకు సుమారు వేలది మంది మరణించారని, వారిలో పిల్లలు, మహిళలు పెద్ద సంఖ్యలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికన్ సామ్రాజ్యవాదం తన ఆయుధ వ్యాపార ప్రయోజనాల కోసం యుద్ధాన్ని రగిలిస్తోందన్నారు. చాలా కాలంగా భారత ప్రభుత్వం పాలస్తీనాకు అండగా నిలబడిందన్నారు. మోడీ అధికారం చేపట్టిన తర్వాత ఇజ్రాయిల్‌లో పర్యటించిన తొలి భారత ప్రధానిగా నిలవడమే కాకుండా అమెరికాకు భాగస్వామిగా మన దేశాన్ని మార్చేస్తున్నారని విమర్శించారు. ట్రంప్ సామ్రాజ్యవాదానికి మద్దత్తునిస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతి రేకించాలని ప్రపంచ శాంతి కోసం భారతదేశ నిలబ డాలని డిమాండ్ చేశారు. తాజాగా ఇజ్రాయిల్ ఇరాన్ మీద దాడి చేయడం, ఇరాన్ ప్రతిదాడి చేయడం పశ్చి మాసియాలో యుద్ధ వాతావరణం రగిలిస్తోందన్నారు. యుద్ధం ఏ రూపంలో జరిగిన ప్రపంచ మానవాళికి అత్యంత నష్టదాయకమని తెలిపారు. ఇప్పటికే ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, యుద్ధం వల్ల ఆయిల్ ధరలు విపరీతంగా పెరిగి, పరోక్షంగా ఆయా దేశాల ప్రజలపై భారాలు పెరుగుతాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలంతా శాంతి కోసం, పాలస్తీనాకు అండగా నిలబడాలని సీపీఐగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు లింగమయ్య, నగర సహాయ కార్యదర్శులు రమణ, అలిపిర,జిల్లా కార్యవర్గ సభ్యులు సంతోష్ కుమార్, నగర కార్యవర్గ సభ్యులు బంగారు భాష, రామయ్య ఎల్లుట్ల నారాయణస్వామి, రామాంజనేయులు, జమీర్, మునాఫ్, ఆచారి ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్, శ్రీనివాస్ సహాయ కార్యదర్శులు సురేంద్ర అశోక్, కన్నా, మహిళా సమైక్య నాయకులు వరలక్ష్మమ్మ, కమ్మక్క నగర సమితి నాయకులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థలాల కబ్జాలపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం నగరంలో మున్సిపల్ స్థలాల కబ్జాలపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ బాలాస్వామి, అధికారులతో నగరంలో పరిస్థితులపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. అనంతపురం నగరంలోని రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయని ఆరాతీశారు. ఇంకా ఎక్కడెక్కడ డ్రైనేజీలు నిర్మించాలి, రోడ్లు ఎక్కడ దెబ్బతిన్నాయన్నది తెలుసుకున్నారు. వీటి నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కొత్తగా నిర్మించాల్సిన విద్యుత్ సబ్ స్టేషన్ ల కోసం స్థలాలను సేకరించాలన్నారు. మున్సిపల్ స్థలల కబ్జాలపై ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయని వాటిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఎక్కడికక్కడ బోర్డులు పెట్టి వీలైతే స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ మీద ఉదయం సాయంత్రం క్షేత్ర స్థాయిలో పరిశీలనలు ఉండాలన్నారు. రోడ్లపై చెత్తా చెదారం వేసే వారికి మొదటి సారి హెచ్చరికలు ఆ తర్వాత జరిమానాలు విధించాలన్నారు. ప్లాస్టిక్ పై ప్రస్తుతం జరుగుతున్న రైడ్స్ మీద ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే వీటిని ఇంకా విస్తృతం చేయాలన్నారు. అనంతను సుందర అనంతగా మార్చటానికి అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

ఉద్యోగుల బదిలీల కౌన్సిలింగ్
పారదర్శకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-అనంతపురం: గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల కౌన్సిలింగ్ పారదర్శకంగా నిర్వహించాలి ఏ.ఐ.వై.ఎఫ్ నగర సమితి అధ్యక్ష కార్యదర్శులు ఆర్‌డిఓకు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సంధ్భంగా ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలు వారి సీనియారిటీ ఆధా రంగా చేయాలని అఖిల భారత సమాఖ్య ఏఐవైఎఫ్ కోరారు. ప్రస్తుతం జరగబోతున్న బదిలీలలో చాలా మంది ఉద్యోగులు తమకు అనుకూల ంగా ఉన్న స్థానాల కోసం రాజకీయ బలాలను ఉపయోగిస్తున్నారు అని పేర్కొన్నారు. బదిలీల కౌన్సిలింగ్ అత్యంత పారదర్శకంగా నిర్వహించా లని ఉద్యోగులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర సహాయ కార్యదర్శులు సురేంద్ర, అశోక్ కన్నా పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-యాడికి : మండల పరిధిలోని తిరునాంపల్లి గ్రామంలో యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పరమేశ్వర్ ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు ఈనెల మలేరియా వ్యతిరేక మా సోత్సవం సందర్భంగా గురువారం గ్రామంలో ప్రజలకు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ చికెన్ గునియా ఉష జ్వరాలపై గ్రామంలోని ప్రజలకు అప్రమత్తంగా ఉండాలన్నారు శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు డ్రైడే ఫ్రైడేలో భాగంగా ప్రతి శుక్రవారం ఇంటిలోని నీటి తొట్లను శుభ్రంగా కడుక్కొని ఒక గంట ఆరబెట్టిన తర్వాత నీటితో నింపుకొనవలెనని సూచించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఏ ఎన్ ఎం ప్రమీల ,మేల్ హెల్త్ అసిస్టెంట్ మదిలేటి, ఎమ్ ఎల్ హెచ్ పి సబిహ ఆశా కార్యకర్త సరస్వతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆర్డీటీని కాపాడుకోవాలి

విశాలాంధ్ర-కణేకల్లు: ఆర్‌డిటి సేవలు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఫాదర్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా కనేకల్ మండల కేంద్రంలోని సంజయ్ నగర్ కాలనీ వాసులు మాల్యం, సొల్లాపురం హెన్నూరు, బిదురుకొంతం, మినహళ్లి, తుంబిగ నూర్, నాగేపల్లి, కలేకుర్తి, రచ్చుమర్రి, గంగలపురం, కొత్తపల్లి సభ్యులు అంత కలిసి బస్టాండ్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు సేవ్ ఆర్డిటి అనే నినాదలతో ర్యాలిగా వెళ్ళి తహసిల్దార్ బ్రహ్మయ్యకి ఆర్డిటి సంస్థకు ఫండ్స్ వచ్చే ఎఫ్‌సిఆర్ఏను కేంద్ర ప్రభుత్వము రెన్యువల్ చేయకపోవడంతో సంస్థకు వచ్చే నిధులు ఆగిపోయాయి. నిధులు ఆగిపోవడంతో ఆర్డిటి సంస్థ సేవలు కొనసాగింపలేక పోతూ ఉంది. దీని ద్వారా పూర్తిగా నష్టపోయేది బడుగు బలహీన వర్గాల ప్రజలే. కాబట్టి మీ ద్వారా జిల్లా కలెక్టర్‌కి రాష్ట్ర ప్రభుత్వం వారికి, కేంద్ర ప్రభుత్వంకి, ఎఫ్‌సిఆర్ఏను పునరుద్దరించి పేద వారమైన మాకు ఆర్‌డిటి సంస్థ వారి సేవలు తిరిగి కొనసాగింప చేయాలని తహసిల్దార్ కి వినతిపత్రం సమర్పించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం చిన్న ముష్టూరు గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వ్యక్తిపై వాహనం వెళ్లడంతో తల చిద్రమైందని చనిపోయిన వ్యక్తిని ఎవరన్నది తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జనార్ధన్ నాయుడు తెలిపారు.

నూతన తహసీల్దార్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-గుత్తి: మండల తహశీల్దార్‌గా పుణ్యవతి తహసిల్దార్ కార్యాలయంలో గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఓబులేసు విడపనకల్లు తహశీల్దారుగా బదిలీ అయ్యారు. ఈమె బుక్కరాయసముద్రం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ముందుగా తహసీల్దార్ ఓబిలేసు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలోని రెవిన్యూ అధికారులు సిబ్బంది, సర్వేర్లు, ప్రజలు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు.

నూతన తాహసీల్దార్‌గా శ్రీనివాస్

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం తాహసిల్దార్‌గా శ్రీనివాస్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు ఇంతకుముందు గుమ్మగట్ట తాహసిల్దార్ గా విధులు నిర్వహించి బదిలీపై డి.హీరేహాళ్ మండలానికి వచ్చారు మండలంలోని టిడిపి నాయకులు తాహసిల్దార్ కు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ నాగల్లి రాజు, శ్రీరాములు, తిప్పేస్వామి, వన్నూరు స్వామి, మహాబలి, గోపాల్, వీఆర్వో రఘు, జయపాల్, వినయ్, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

చట్ట ప్రకారంగా విధులు నిర్వహించాలి

విశాలాంధ్ర-అనంతపురం : జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు ఆములు చేస్తుందని వీటిపై మహిళలకు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆవరణలో జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖీ కేంద్రం (వన్ స్టాప్ సెంటర్) ను జిల్లా మహిళ శిశు అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నాగమణి,ఆర్ యం ఓ.డాక్టర్ హేమలత,అర్బన్ తహశీల్దార్ హరి ల తో కలసి సఖీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు ఆములు చేస్తుందని వీటిపై మహిళలకు పూర్తి అవగాహన కల్పించాలని పి డి ని ఆదేశించారు. వన్ స్టాప్ సెంటర్ సఖీ కేంద్రంలో ప్రతి నెల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,చట్ట ప్రకారంగా సఖీ కేంద్రంలో ఉన్న సిబ్బంది పనిచేయలని ఆదేశించారు. సఖీ కేంద్రంలో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, సఖీ కేంద్రానికి ఎలాంటి సమస్యలతో వచ్చే మహిళలకు సఖీ కేంద్రం ద్వారా ఎలాంటి సేవలు అందిస్తున్నారని, సమస్యలతో సఖీ కేంద్రానికి వచ్చిన వారి పూర్తి వివరాలు, మీరు వారికి ఎలాంటి సలహాలు అందజేస్తున్నారు. సఖీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సేవలకు సంబంధించి నమోదు చేసిన రిజిస్ట్రార్లు ను పరిశీలించారు.చెక్ లిస్ట్,ఫైల్స్ మెయింటైన్స్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఆర్ యం ఓ పద్మజ, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు, డి సి పి ఓ మంజునాథ్, ఎస్సై భారతి, సోషల్ కౌన్సిలర్ ఉమాదేవి, లీగల్ కౌన్సిలర్ ఏ. నర్మద,డేటా ఎంట్రీ ఆపరేటర్ గీతమ్మ, హోంగార్డులు పి ఆర్ భారతి, షకీర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతలేని మరమ్మత్తులు
నిధులు స్వాహా

విశాలాంధ్ర-పామిడి : పామిడి పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డుకు సమీపంలో గల దళిత బాలుర సంక్షేమ వసతిగృహం మరమ్మత్తుల కు గాను కూటమి ప్రభుత్వం 19 లక్షల రూపాయలను మంజూరు చేసినది. అందులో వర్షం వస్తే ఒక భాగం కారుతుందని, ఫ్లోరింగ్ చేశారు. నాణ్యతలేనందున ఫ్లోరింగ్ అంతా చీలికలు ఏర్పడ్డాయి. కొద్ది కాంపౌండ్ వాల్ నిర్మించారు. వాటికి ప్లాస్టింగ్ కూడా వేయలేదు, వసతి గృహం గోడలన్నీ చీలుకలతో దర్శనమిస్తున్నాయి. లెట్రిన్ బాత్రూంలు పెంట కుప్పలతో దుర్గంధం వెద జల్లుచున్నది. చూసిన మేధావులు పరిశీలకులు అనుభవం ఉన్న కాంట్రాక్టర్లు ఈ వర్కుకు 19 లక్షలు నిధులు కేటాయించారని ముక్కున వేలు వేసుకుంటున్నారు. సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల వివ భాగంలో మంజూరైన ఈ వర్క్‌ను అధికారులు పరిశీలించ లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. గుత్తేదారుడికి దాదాపు 10 నుంచి12 లక్షల వరకు ఆదాయం మిగిలిం టుందని, ఇది కేవలం 5,6 లక్షల రూపాయల కంటే ఎక్కువ ఉండరని అంటున్నారు. రంగుల పూతతో మేకప్ చేశారని, అయినా చీలుకలు ఏర్పడడం దురదృష్టకరమన్నారు. వర్క్ చేసి నెల రోజులు కూడా కాలేదని అప్పుడే చీరకలు ఏర్పడితే భారీ వర్షాలకు గదులన్నీ జలమయమే అంటున్నారు. ఈ పనితీరుపై జిల్లా అధికారులు స్పందించి సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని లేకుంటే ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టినట్లునని ప్రజలు అంటున్నారు.

రైతులను మోసం చేయొద్దు

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలో వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్య ంలో గురువారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకిచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలనీ పేర్కొన్నారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పేరుతో ఇస్తామన్న ఇరవై వేల రూపాయలు ఒకేసారి ఇవ్వాలని అన్నారు. వైఎస్సార్సీపీ గుత్తి మున్సిపల్ కౌన్సిలర్ వరద రాజులు నాయకులు జ్ఞానేశ్వర్ రెడ్డి, అరుణ్ కుమార్ సుభాష్చంద్రబోస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మెరుగైన ఆరోగ్యం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : యోగాను దైవందిన జీవితంలో భాగం చేసుకుంటే మానసిక, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతుందని ఎంపీడీఓ విజయభాస్కర్, ఎంఈఓ మల్లికార్జున తెలిపారు. గురువారం మండల కేంద్రాంలోని మండల పరిషత్ కార్యలయంలో సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు తో సమావేశం నిర్వహించారు. స్థానిక హైస్కూల్, ప్రతిభ పాఠశాలల్లో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భాంగా ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు. యోగాకు ప్రతి రోజు గంట సమయం కేటాయిస్తే అనారోగ్యానికి దూరంగా ఉండొచ్చన్నారు. దీనిపై ప్రతి ఒక్కరు విస్తృత ప్రచారం చేయాలని కోరారు.

కారడవిని వెలుగు నింపిన పోరాటయోధుడు
శోకసంద్రంలో రాజీవ్ కాలనీ వాసులు

విశాలాంధ్ర - అనంతపురం రూరల్: కార అడవిని వెలుగు నింపిన పోరాటయోధుడు ఇక లేరు. అనంతపురం మండలం రాజీవ్ కాలనీ మాజీ సర్పంచ్ హుస్సేన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, కాలనీ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. వివరాల్లోకి వెళితే... అమరావతికి హైకోర్టు పనుల నిమిత్తం ముగించుకొని తిరుగు ప్రయాణంలో ప్రకాశం జిల్లా, కాకాని లక్ష్మీపురం వద్ద ఉదయం ఈ ప్రమాద ఈ ఘటన చోటుచేసుకుంది. తలకు, శరీర భాగాలకు బలమైన దెబ్బలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తోటి ప్రయాణికులు తెలిపారు. పోస్టుమార్టం కొరకు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నట్లు సమాచారం. నేడు స్వస్థలమైన అనంతపురం మండలం రాజీవ్ కాలనీ గ్రామ పంచాయితీ నందు అంత్యక్రియలు జరుగునట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా భారత కమ్యూనిస్టు పార్టీలో పనిచేసి ప్రజల పక్షపాతిగా నిలిచిన హుస్సేన్ నేడు దూరమవడంతో రాజకీయ నాయకులు, సేవామూర్తులు, తదితరులు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు. 1995 నుంచి నేటి వరకు ప్రజల మన్నలు పొందుతూ.. ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా రాజీవ్ కాలనీ పంచాయితీ నుంచి ఆ గ్రామ ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. అంతేకాకుండా భారత కమ్యూనిస్టు పార్టీలో దాదాపు 20 సంవత్సరాల పైన పనిచేసి పార్టీకి విస్తృతమైన సేవలు అందించారు. అందులో భాగంగానే ఈరోజు రాజీవ్ కాలనీ గ్రామపంచాయితీగా ఏర్పడదానికి ముఖ్యకారుకుడు అయ్యాడని చెప్పవచ్చు. 1994 సంవత్సరంలో అనంతపురం శాసనసభ్యులైనటువంటి రామకృష్ణ వద్దకు అనేకమార్లు ప్రజల సమస్యలను దృష్టికి తీసుకెళ్లి ప్రజా శ్రేయస్సుకు పాటుపడ్డారని చెప్పవచ్చు.

కొత్త యూనిఫాంలు పంపిణీ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సరికొత్త యూనిఫాంలతో మెరిసిపోనున్నారు. కార్పొరేట్ స్కూల్ విద్యార్థులను తలపించేలా ఈ విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ విద్యార్థుల యూనిఫాంల కలర్ మారింది. సరికొత్త రంగుల్లో ఉన్న యూనిఫాంలను విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారు. బొమ్మనహాళ్ మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలాల విద్యార్థులకు యూనిఫాంలు మం డల విద్యా కార్యాలయనికి చేరినట్లు ఎంఈఓ మల్లికార్జున తెలిపారు. మండల వ్యాప్తంగా 9296 మంది విద్యార్థులకు అందిస్తున్నాట్లు ఎంఈఓ తెలిపారు. గురువారం మండలంలో 15 పాఠశాలలకు యూనిఫాం పంఫిణీ చేశామని నేడు అన్ని పాఠశాలలకు అందిస్తున్నాట్లు తెలి పారు. సీఆర్పీలు అమరేష్, రామంజనేయులు, ఇస్మయిల్, మంజప్ప తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో విజయదంక మోగించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలో గురువారం పరిటాల రవీంద్ర కళ్యాణ మండపంలో నియోజకవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుంతకల్ మండలం ఇంచార్జ్ గుమ్మడూరు నారాయణస్వామి హాజరై, వచ్చే స్థానిక ఎన్నికలలో వైసిపి పార్టీని భూస్థాపితం చేస్తాం. కష్టపడ్డ,ధైర్యవంతుడికి, సామాన్యుడికి పదవులు ఇస్తామనీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు.

ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి



విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర నాయకులపై బుధవారంన విజయవాడ చైతన్య విద్యాసంస్థ ఎదుట ఫీజుల దోపిడీ అరికట్టాలని రాష్ట్ర నాయకులు ధర్నాను చేస్తే వారిపై అమానుషంగా యాజమాన్యం దాడులు చేయడం సిగ్గు చేటన్నారు. గురువారం యూనివర్సిటీ క్యాంపస్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో యూనివర్సిటీ ఏఐఎస్ఎఫ్ శాఖ కార్యదర్శిరమణ మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు గత 25 సంవత్సరలు గా విద్యాను వ్యాపారం చేస్తూ పబ్బం గడుపుతున్న వాటిని వ్యతిరేకంచడం కారణంగా ఆందోళన కారులపై పోలీసులచే దాడులు చేయించిన మాత్రాన ఏఐఎస్ఎఫ్ మిలిటెంట్ పోరాటం ఆగుతుందనేది మీ భ్రమేనని. ఈ లాంటి తాటాకు చప్పట్లకు బయపడేది లేదని రమణ హెచ్చరించారు. ఈ ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి మహేష్, శీను నాయక్, గంగాధర్, కుళ్లాయప్ప, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గుంతకల్లు: శ్రీ చైతన్య విద్య సంస్థల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ సహాయ కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజు దోపిడీని,బి పుస్తకాల వ్యాపారాన్ని అరికట్టాలన ఈ విజయవాడలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నేతలపై పోలీస్ ఖండిస్తూ నిరసన చేపట్టామని అన్నారు.

తహసీల్దార్ నియామకం ఎప్పుడు..?

విశాలాంధ్ర-నార్పల: మండల వ్యాప్తంగా స్కూల్ పిల్లలును స్కూలలలో చేర్పించడానికి పిల్లల తల్లిదండ్రులు వారి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. కానీ పిల్లలును స్కూల్‌లలో జాయిన్ చేయాలంటే క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లు కావాలని సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులకు చెప్పడంతో స్కూల్ పిల్లలు వారి తల్లిదండ్రులు సచివాలయాల చుట్టూ తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. కానీ నార్పల మండలంలో తాసిల్దార్ లేనందున స్కూల్ పిల్లలు వారి తల్లిదండ్రులు ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం తహసీల్దారు ఎప్పుడు వస్తారు అని ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే నార్పల మండలానికి తహసిల్దార్‌ని నియమించి స్కూల్ పిల్లల తల్లిదండ్రుల సమస్యలు పరిష్కరించాలని చెప్పి సీపీఐ మండల కార్యదర్శి సాకే గంగాధర, సహాయక కార్యదర్శిలు, సుధాకర, రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం పెద్ద పెద్దయ్య, నారాయణప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ, కూడేరు, విడపనకల్లు మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు బస్సు సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థులకు పాఠశాల సమయాలకు బస్సులు నడపాలని వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు సాకే పురుషోత్తం తెలిపారు. గురువారం ఉరవకొండ డిపో మేనేజర్‌ని కలిసి వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ కుడేరు మండలంలో కొర్రకుడు హంసపల్లి పీఏబీఆర్ డ్యాం గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని విడపనకల్లు మండలం హావలిగి గ్రామానికి సంబంధించిన విద్యార్థులకు కూడా బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. విడపనకల్లు మండలంలో ఉన్న మోడల్ స్కూల్ వద్దకు బస్సు పాస్ ను వర్తింపచేయాలని వారు డిపో మేనేజర్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అనేకమంది పేద విద్యార్థులు పాఠశాల సమయానికి బస్సులు, పాసులు అందుబాటులో లేక ఇబ్బందులకి గురవుతున్నారని. విద్యార్థుల యొక్క ఇబ్బందులను గుర్తించి బస్సు సౌకర్యాలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు హరికృష్ణ, బాబా, ఫరీదా ఇందర్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

యోగాతోనే ఆరోగ్యం, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: యోగాతోనే ప్రజలకు జ్ఞాపకశక్తి, ఆరోగ్యం, ఏకాగ్రత అన్ని ఉంటాయని తహసిల్దార్ భాస్కర్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బోరంపల్లి గ్రామంలో వీఆర్వో భాష ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులతో కలిసి యోగ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా తహసిల్దార్ హాజరై ప్రజలతో యోగా కార్యక్రమం నిర్వహించి అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ యోగాతో అనేక ఉపయోగలు ఉన్నాయని, ప్రతి ఒక్కరు యోగా చేసి ఆరోగ్యం జ్ఞాపకశక్తి ఏకాగ్రత పెంచుకోవాలని, నేటి జీవితంలో ఆరోగ్యం బాగుంటేనే అన్ని సాధించుకోవచ్చు అన్నారు. యోగాతో మానసిక ఒత్తిడి తగ్గుతుందని, యోగా వల్ల ఉపయోగాలు ముందునే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యోగ కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నగర మహాసభను విజయవంతం చేయండి



విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : ఈ నేల 23వ తేదీ అనంతపురంలో జరిగే సీపీఐ నగర మహాసభలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమత్ రాయుడు, కొల్లాయి స్వామి పేర్కొన్నారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షా ప్రధాన కార్యదర్శి మంజునాథ్, ఉమామహేష్, నగర కోశాధికారి నాని, సహాయ కార్యదర్శి సమీర్, తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి ఫాదర్ ఫెర్రర్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్ 16వ వర్ధంతి కార్యక్రమం కళ్యాణదుర్గం నియోజకవర్గం లో బుధవారం వాడవాడల ఘనంగా నిర్వహించారు. కళ్యాణదుర్గంలోని ఆర్‌డిటి ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఫెర్రర్ విగ్రహానికి రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాలు ,ఉద్యోగ సంఘాల నాయకులు పూలమాలవేసి నివాళి అర్పించారు. టిడిపి ఆధ్వర్యంలో ఫాదర్ విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేసి నివాలి అర్పించారు. కుందుర్పిలో జరిగిన కార్యక్రమానికి ఆర్డిటి అధినేత మాంచ్యూ ఫెర్రర్ హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్ లు అన్నదానం నిర్వహించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 20, జూన్ 2025

ఎర్రజెండాతోనే సమస్యల పరిష్కారం

సీపీఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం పట్టణంలో జులై 31,ఆగస్టు 1న నిర్వహించబోయే సీపీఐ జిల్లా రెండవ మహాసభలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాటమయ్య, చేతి వృత్తిదారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి, ధర్మవరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో ఎన్జీవోస్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ,శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, చెన్నంపల్లి శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కుళ్లాయప్ప, బత్తలపల్లి మండల కార్యదర్శి వెంకటేష్, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషన్స్ కార్మిక సంఘం గోవిందరాజులు, లక్ష్మీనారాయణ, తాజ్, ఆంజనేయులు, మసూద్, మహిళా సమైక్య లలితమ్మ,లింగమ్మ, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ ఎర్ర జెండాను వదలకుండా వందేళ్లుగా దేశం కోసం ప్రజల కోసం నిలబడిన పార్టీ సిపిఐ అటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ సంస్థగతంగా మూడేళ్లకోసారి మహాసభలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ క్రమంలో సిపిఐ జాతీయ మహాసభలు సెప్టెంబర్ 21నుంచి 25వరకు చండీగర్లో జరగనున్నాయి అని,రాష్ట్ర మహాస భలు ఆగస్టు 20 నుంచి 25 వరకు ఒంగో లులో జరగనున్నాయి అని, శ్రీ సత్యసాయి జిల్లా రెండవ మహాసభలు ధర్మవరం పట్టణం నందు జూలై 31 ఆగస్టు 1న జరగనున్నాయి అని తెలిపారు. ఈ మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రూపకల్పన చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించే దిశగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. ఈ మహాసభలు జయప్రదానికై ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.

యోగాతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రతి ఒక్కరూ యోగ చేయడం వల్ల మంచి ఆరోగ్యంవస్తుందని, ప్రతి ఒక్కరూ యోగా ను అలవాటుగా మార్చుకోవాలని ఎంపీడీఓ నరేంద్ర తో పాటు హిందూపురం వివేకానంద యోగ థెరపీ ఇన్స్టిట్యూట్ గురువులు కరే రమేష్ తదితరులు పేర్కొన్నారు,11 వఅంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు కె. వెంకటేష్, సి ఏస్ మహేంద్ర, ఎం.నాగరాజు,మండల విద్యాధికారి గోపాల్, ప్రధానోపాధ్యాయులు ఈశ్వర ప్రసాద్,మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్,శివరామ్ ఫౌండేషన్ చైర్మన్, పారిశ్రామిక వేత్త జి హెచ్,సోమశేఖర్, బీజేపీ నాయకులు బొట్టు శ్రీనివాసులు,వెంకట చలం, నరసింహులు, జనసేన సురేష్, సంతోష్, ప్రిన్సిపాల్ భక్తవత్సలం,లక్ష్మీ నారాయణ,సూపర్ వైజర్ నాగరాణి, పంచాయితీ కార్యదర్శి సుబ్రమణ్యం, వెంకట రత్నం,పిడి రామ మోహన్ తో పాటు మండలంలోని విద్యార్థులు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా యోగా ఆసనాలను వేయించారు, ప్రతి ఒక్కరూ ప్రతి తొలిరోజు యోగా నిర్వహించాలని పిలుపు ఇచ్చారు.

ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే నాలుగు రోడ్లకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను ఈనెల 22వ తేదీ ఆదివారం వాటిని తొలగించడం జరుగుతుందని. ఆర్ అండ్ బి జేఈ ఉన్నూరు స్వామి, తెలిపారు. అంత లోపల మార్కింగ్ వేసిన ప్రకారం ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని లేని పక్షంలో ఆరోజు పోలీస్ బందోబస్తుతో జెసిపిలతో వాటిని తొలగించడం జరుగుతుందన్నారు. దాదాపు 120 మందికి నోటీసులు ఇచ్చామని ఇందులో నలుగురు తప్ప మిగిలిన వారు ఎవరు స్పందించలేదన్నారు... వాటిని తొలగిస్తామన్నారు.

నేడే మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గుడిబండ: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అనగా 20న ఉదయం 10:30 నిమిషాలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కేశవరెడ్డి తెలిపారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ మండలస్థాయి అధికారులతో పాటు మండలంలోని ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు కో ఆప్షన్ మెంబర్, మండల స్థాయి ఉన్నతాధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన వివరాలను తీసుకుని సర్వసభ్య సమావేశానికి హాజరవ్వాలని ఆయన కోరారు.

ఆర్డీటీ సంస్థపై కేంద్రం వివక్ష ఆపాలి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: ఆర్డీటీ సంస్థపై కేంద్ర ప్రభుత్వం చూపుతున్న వివక్షను ఆపి, సంస్థ కార్యకలాపాలు, సేవలు మునుపటిలా జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని దిన్నెమీదపల్లి గ్రామ ప్రజలు గురువారం తహసీల్దార్ దేవేంద్ర నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఆర్డీటీ సంస్థ తమ గ్రామానికి పక్కా ఇల్లు,నీటి వసతి, ఇలా మరెన్నో ఇచ్చి తమను ఆదుకుందని,తమ పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించిందని తెలిపారు. అనంతపురం, సత్యసాయి జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ఆర్డీటీ సంస్థను కేంద్రం కక్ష పూరిత చర్యలతో కార్యకలాపాలను స్తంభింపజేసిందని, సంస్థను పునరుద్దరించకుంటే ఉద్యమాలు చేసైనా ఆర్డీటి సంస్థను కాపాడుకుంటామని గ్రామ ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో రమణయ్య, ఆంజనేయులు, రమణయ్య, గంగోజమ్మ,చంద్రకళ,శివమ్మ వెంకటరమణ,ప్రజలు పాల్గొన్నారు.

బూత్ లెవెల్ ఏజెంట్లు నియమించుకోవాలి

విశాలాంధ్ర-పెనుకొండ: సబ్ కలెక్టర్ కార్యాలయం,నందు ఆర్డిఓ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయాల పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు తొలగింపులు, పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణల గురించి అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో చర్చించడం, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్‌లను నియమించుకోవలేనని తెలిపినారు. ఈ సమావేశంకు నియోజక వర్గంలోని అందరు ఏఈఆర్‌వోలు, సీనియర్ సహాయకులు ఎన్నికలు, ఎన్నికల కంప్యూటర్ ఆపరేటర్లు, రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

ఆర్డీటీ అకౌంట్‌ను రెన్యువల్ చేయాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: ఆర్డిటి సమస్తకు చెందిన ఎఫ్‌సిఆర్ఏ అకౌంట్‌ను వెంటనే రెన్యువల్ చేసి ఆర్డిటి సంస్థను కాపాడాలని మహిళలు కోరారు. గురువారం బుచ్చయ్యగారిపల్లి, జానకంపల్లి గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున శాంతియుత ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు ప్రాంతమైన ప్రజలకు ఆర్డిటి సమస్త ఒక వరమని, అలాంటి సమస్త అకౌంట్లను కేంద్ర ప్రభుత్వం ఆపివేయడం తగదని తెలిపారు. విద్యా, వైద్యం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి కరువు ప్రాంత ప్రజల కోసం ఆర్డిటి సంస్థ చేస్తున్న సేవలు ఎనలేనివని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఆర్డిటి సమస్త కు చెందిన అకౌంట్ ను రెన్యువల్ చేసే విధంగా చర్యలు చేపట్టి కరువు ప్రాంత ప్రజలను ఆదుకోవాలని తెలిపారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పరిగి : మండల పరిధిలోని సేవా మందిరం నందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేటి శ్రీధర్ కార్యాలయం నందు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసుకుని సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం కెటీ శ్రీధర్ మాట్లాడుతూ కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుకుంటూ ప్రార్థనలు నిర్వహించమని తెలిపారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్త చెరువులోనే బీసీ కాలనీలో నూతనంగా నిర్మించిన సత్యసాయి వాటర్ ట్యాంక్ ను. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రారంభిస్తారని. టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, తెలిపారు. 10:30 గంటలకు బుక్కపట్నం చెరువు కట్ట నాణ్యత పనులను ప్రారంభిస్తారన్నారు కావున మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

అన్యాక్రాంతమైన స్థలాలను స్వాధీన పరుచుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎల్.సి.కె పురంలో మున్సిపల్ రిజర్వ్ స్థలంలో నిర్మించిన కమర్షియల్ కాంప్లెక్స్‌లను వెంటనే మున్సిపాలిటీ వారు స్వాధీన పరుచుకోవాలి అని టిడిపి నాయకులు టిడిపి పట్టణ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పరిసే సుధాకర్, పురుషోత్తం గౌడ్ 25వ వార్డు ఇంచార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు తదితరులు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో మున్సిపల్ రిజర్వ్ స్థలాలను, రెవెన్యూ రిజర్వు స్థలాలను పెద్ద ఎత్తున కబ్జాలకు పాల్పడి, కమర్షియల్ కాంప్లెక్స్‌లు కట్టుకు న్నారని తక్షణమే వాటిని స్వాధీనం పరుచుకోవాలని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ను కలిసి ధర్మవరం పట్టణంలో గత వైసిపి ప్రభుత్వం హయాంలో కబ్జాలకు గురైన స్థలాలను వాటి సర్వే నెంబర్లతో సహా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ధర్మవరం పట్టణం 626 సర్వేనెంబర్ ఎల్ సి కె పురంలో కబ్జాకు గురై కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించిన మున్సిపల్ రిజర్వు స్థలాన్ని వెంటనే స్వాధీన పరుచుకోవాలని తెలిపారు. పై సర్వే నెంబర్లు గల మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని కబ్జా చేసినట్లు హైకోర్టు కి కూడా వెళ్లడం జరిగిందని,హైకోర్టులో కూడా అనుకూలంగా తీర్పు రావడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి , మున్సిపల్ శాఖ మాత్యులు పొంగూరు నారాయణ కూడా వినతిపత్రం సమర్పించారు. వాటిపై విచారణ జరిపి తక్షణమే సంబంధిత మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని స్వాధీనపరుచుకోవాలని సీఎంఓ నుండి జిల్లా కలెక్టర్ గారికి ఆదేశాలు రావడం జరిగిందని తెలిపారు. వాటిపై ధర్మవరం రెవిన్యూ డివిజనల్ అధికారి విచారణ జరిపి తగు నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగిందని తెలిపారు. వాటిపై విచా రణ జరిపిన అప్పటి రెవెన్యూ డివిజనల్ అధికారి అయినటువంటి వెంకట శివారెడ్డి గారు తక్షణమే మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని స్వాధీనపరుచుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు తెదేపా నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకొని రావడం జరిగింది అన్నారు. పైవాటిని అన్నింటిని పరిశీ లించిన కమిషనర్ వెంటనే సంబంధిత అధికా రులను పిలిపించి తక్షణమే విచారణ జరిపి మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని స్వాధీనపరుచుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు అని తెలిపా రు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోసాల శ్రీరాములు, కేతినేని రాజా, వల్లపు రవీంద్ర, పల్లపు శివశంకర్,అంకన్న,రామకృష్ణ, తొగట అనిల్, నాగేంద్ర,చిలిమి సూరి,క్లస్టర్ రామాంజిలు పాల్గొన్నారు.

పోలీసులపై చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - కదిరి టౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో శ్రీ చైతన్య కళాశాల వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులపైన దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐయస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసం స్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని గురువారం కదిరి పట్టణంలోని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర మాట్లాడుతూ విద్యను వ్యాపార వస్తువుగా మలచిన కార్పొరేట్ మాఫియాపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కదిరి నియోజవర్గ కార్యదర్శి గణేష్, పవన్, ఉమేష్, శివ, రాజేష్, సూరి,గణేష్, శినా, జస్వంత్,మహేంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

అధ్యాపకులదే కీలక పాత్ర

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యార్థినీలకు నాణ్యమైన విద్యను అందించుటలో అధ్యాపకులదే కీలకపాత్ర అవుతుందని డిఐఈఓ సయ్యద్ మౌలా తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులలో బోధన జరుగుతున్న వాటిని కూడా వారు పరిశీలించారు. అనంతరం విద్యార్థినీలతో కాసేపు మాట్లాడుతూ పాఠాలు బాగా అర్థమవుతున్నాయా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తదుపరి భోజనంను విద్యార్థినీలకు వారే స్వయంగా వడ్డించారు. కళాశాలలో బోధన తీరు సౌకర్యాల గురించి విద్యార్థులను, అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వనిత వాణి, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎఫ్ఏసీ తహసీల్దారుగా సురేష్ బాబు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న నటరాజ్ చిలమత్తూరు మండల తహసీల్దారుగా ఇటీవల బదిలీ అయ్యారు. తదుపరి వీరి స్థానంలో తహసిల్దారుగా ప్రభుత్వం ఎవరిని నియమించలేదు. దీంతో పరిపాలన విభాగం పాలనలో భాగంగా ఉప తహసిల్దా రుగా విధులు నిర్వర్తిస్తున్న సురేష్ బాబును ఫుల్ అడిషనల్ చార్జ్ ఎమ్మార్వో గా ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. దీంతో వారు పదవి బాధ్యతలను స్వీకరిం చారు. అనంతరం సురేష్ బాబు మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు, పట్టణ ప్రజలకు సమస్యలను పరిష్కరించడంలో తాను కృషి చేస్తానని, నిరంతరం ప్రజలకు అండగా ఉంటానని, చట్టపరంగా న్యాయపరంగా అందరికీ న్యాయం చేకూర్చుతానని తెలిపారు. కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది సహాయ సహకారములతో అభివృద్ధి చేస్తానని తెలిపారు. తదుపరి కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, ఆర్ ఐ, సిఎస్డిటి తదితరులు నూతన ఎఫ్ఎసి తాసిల్దార్ సురేష్ బాబుకు శుభాకాంక్షలు అని తెలియజేశారు.

వికసిత భారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ప్రదాని నరేంద్రమోడి పిలుపు మేరకు వికసిత భారత్లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అగ్రికల్చర్ రీసర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ నాయుడు ముదిగుబ్బ మండల కేంద్రంలో గురువారం స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సోమల ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వంచేసి 11సంవత్సరాలు అయిన సందర్భంగా చేపడుతున్న, వికసిత భారతదేశపు అమృతకాలం సేవాస పరిపాలన పేదల సంక్షేమానికి 11సంవత్సరాల కార్యక్రమంలో భాగంగా, వికసితభారత్ 2047 ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చైతన్యవంతుడైన భారత పౌరుడిగా 2047 నాటికి వికసిత భారత్ కోసం పాటుపడాలన్నారు. అవినీతి రహిత వివక్ష లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. మహిళల గౌరవ మర్యాదలు పెంచుతూ వారి సాధికారానికి కృషి చేయాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పసుపులేటి వెంకటేష్,జనగాని వెంకటేష్, దేశ నారాయణ,గంగులప్పా,మైనార్టీ మోర్చా అధ్యక్షుడు చాంద్ భాషా, షేక్ అనీష్ సాయి చరణ్, నరసింహులు, సరస్వతి, గంగాదేవి, కాశమ్మ,ఆది, మహేష్ రామకృష్ణ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగులు బదిలీలపై వినతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సచివాలయ ఉద్యోగులు తమ బదిలీలు, తదితర సమస్యలపై నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయం ఉద్యోగులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామ,వార్డు సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు దృష్టికి తీసుకొనిపోవడం జరిగిందన్నారు. న్యాయపరంగా మాకు న్యాయం చేయాలని కోరడం జరిగిందన్నారు. సమస్యలను ఆరోగ్యశాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లడం ద్వారా, ఈ జీవో పట్ల ఒక సానుకూల, న్యాయమైన పునఃసమీక్ష జరగడం కోసం మా తరపున ప్రయత్నిస్తాం అని హామీ ఇచ్చారు.

లేపాక్షి ఆలయ హుండి లెక్కింపు

విశాలాంధ్ర-లేపాక్షి : ప్రముఖ పర్యాటక క్షేత్రమైన దుర్గా వీరభద్ర పాపనేశ్వర స్వామి దేవాలయం లో ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ ఆధ్వర్యంలో ఉండే లెక్కించారు. గురువారం ఉదయం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నాట్య మండపంలో అధికారుల సమక్షంలో ఉండి లెక్కించగా 8.16.381 రూపాయలు తో పాటు వెండి సామగ్రి వచ్చినట్టు నరసింహమూర్తి పేర్కొన్నారు. ఈసారి గతం కంటే కూడా ఉండే ఆదాయం పెరిగిందని తెలిపారు. ఈ లెక్కింపుకు దేవాదాయ ధర్మాదాయ ఉన్నత స్థాయి అధికారి నరసింహారాజు పర్యవేక్షించారు.

కంటి విభాగ సామాగ్రి విరాళం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని కంటి విభాగానికి అవసరమైన సామాగ్రిని స్పందన ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా సుమారు 40 వేల రూపాయలు విలువచేసి విజన్ చార్టర్, ట్రయల్ ఆప్టికల్ బాక్స్, డైరెక్ట్ ఆప్తాల్మిక్ స్కోప్, కలర్ విజన్ చార్ట్, నియర్ విజన్ చార్ట్ తదితర కంటి సామాగ్రిని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ మాధవికు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఉదయభాస్కర్, ప్రభుత్వ వైద్యులు నజీర్, రాముడు,హరి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - అగళి : పార్టీ బలోపేతం చేయడమే ధ్యేయంగా కమిటీలు పనిచేయాలని హిందూపురం ఎన్నికల పరిశీలకులు అగళి మండల జడ్పీటిసి ఉమేష్ గురువారం పేర్కొన్నారు. హిందూపురం టౌన్ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ గా ఉమేష్‌ను పార్టీ అధిష్టానం నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఉమేష్ హిందూపురం తెలుగుదేశం పార్టీ కార్లయంలో అక్కడి పార్టీ నాయకులతో సమావేశమైనారు. గ్రామ కమిటీలు పంచాయతీ మండల కమిటీలు నియమించడానికి తనను ఎన్నికల పరిశీలకులుగా పార్టీ అధిష్టానం నియమించిందని ఉమేష్ తెలిపారు. అయన వెంట మడకశిర మార్కెట్ కమిటీ చైర్మన్ గురుమూర్తి డైరెక్టర్ శిల్పా కేంచు యాదవ్, మండల కన్వీనర్ కుమారస్వామి బీసీ సెల్ నాయకుడు తిప్పేస్వామి, మండల ప్రధాన కార్యదర్శి జయన్న, రాజగోపాల్ తదితర నాయకులు ఉన్నారు.

ధన దాహంతో రెచ్చిపోతున్న మాజీ ఎంపీటీసీ

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలో శెట్టిపల్లి పంచాయతీ సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి భారీ స్థాయిలో మట్టి అవసరం పడింది, ఇదే అదునుగా ధన దాహంతో అధికార పార్టీ నాయకులను అడ్డం పెట్టుకొని రెచ్చిపోతూ ఓ మాజీ ఎంపీటీసీ రెచ్చిపోతూ గ్రామంలో నిరు పేద రైతుల పొలాలపై కన్నేసి రాత్రి పగలు తేడా లేకుండా మట్టి తరలించి సొమ్ము చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.. ఈ విషయంపై బహిరంగంగా రచ్చ జరగడంతో కొద్దిరోజులు మిన్న కుండిపోయినారు, అనంతరం చీకటి వేళల్లో హబ్బు, గోకాడ, నిరుపేదల భూములలో, మట్టి తరలించడం జరుగుతున్నది, ఈ నేపథ్యంలో పెద్దనపల్లి గ్రామానికి చెందిన శ్రీరాములు ఎన్నో సంవత్సరాల నుండి టిడిపి సామాన్య కార్యకర్తగ, రైతుగా భూమిని సాగు చేసుకుంటూ కుటుంబాన్ని పోసించుకునేవాడు అతని పొలంలో 3 రోజుల క్రితం భారీ స్థాయిలో మట్టిత్రవ్వినారు, ఇదేమి అన్యాయమని ప్రశ్నిస్తే గొడవపడి, దుస్తులు చింపి దుర్భాషలాడుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు, హిందూపురం ఎమ్మెల్యే బాలయ్య సారథ్యంలో పేదల పక్షాన నిలబడి న్యాయం చేయాల్సింది పోయి ఆయన ఇలాఖలో అధికార పార్టీనీ అడ్డం పెట్టుకొని శెట్టిపల్లి గ్రామ పంచాయతీ మాజీ ప్రజాప్రతినిధి ధన దాహంతో సదరు సంస్థతో లోపాయికరి ఒప్పందం చేసుకున్నాడు ఎంతో మంది రైతుల పొట్టకొట్టి పార్టీకి ప్రభుత్వంనకు చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తిస్తున్నాడని, ఈ విషయంపై మండల కన్వీనర్, కోఆర్డినేటర్, సీనియర్ పార్టీ పెద్దలు మాకు న్యాయం చేయాలని, అదేవిధంగా ఎమ్మెల్యే బాలకృష్ణ ను కలిసి పెద్దనపల్లిలో నిరుపేదలకు జరిగిన అవినీతి అక్రమాలపై చర్చించడం జరుగుతుంది అంటూ వారు వాపోయారు.

డ్వాక్రా మహిళా సంఘం సొమ్ము స్వాహా..!

విశాలాంధ్ర-నంబులపూలకుంట : డ్వాక్రా మహిళా సంఘాలలో అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. మండలంలోని కొన్ని మహిళా సంఘాలు తిమ్మమాంబ గ్రామైక్య మహిళా సంఘం ద్వారా బ్యాంకులో రుణాలు పొంది తిరిగి చెల్లించడం లేదని సభ్యులు వాపోతున్నారు. గురువారం మండల పరిధిలోని ధనియానిచెరువు గ్రామంలోని ఆంజనేయ మహిళా సంఘంలో బ్యాంకు ద్వారా యాభై వేల రూపాయలు ఋణం పొందామని,తీసుకున్న మొత్తానికి వడ్డీతో సహా చెల్లించినా కూడా సంఘంలోని ఇతర సభ్యులు చెల్లించలేదనే నెపంతో బ్యాంకు అధికారులు తమ వ్యక్తిగత ఖాతాను స్థంబింపజేశారని సభ్యులు ఆదిలక్ష్మమ్మ, నాగమణి ఆరోపించారు. ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం,రైతు భరోసా వంటి సంక్షేమ పథకాల నుండి వచ్చే సొమ్ములు బ్యాంకు ఖాతాకు జమ అవుతున్నాయని, కానీ అవి తీసుకునేందుకు వీలు లేకుండా పోతోందని వాపోయారు. తమ సమస్యను అధికారులు పరిష్కరించాలని కోరుతున్నారు.

ఆర్డీటీ సంస్థను ఆదుకోవాలి

విశాలాంధ్ర-కొత్తచెరువు: గత 55సంవత్సరాలుగా రాయలసీమ ప్రాంతంలో పేద ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థను కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్ ఎన్‌ను పునరుద్ధరించి ఆదుకోవాలని. మండలంలోని ఆర్డిటి సంస్థలో పనిచేస్తున్న మహిళలు కోరారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ పేద ప్రజలకు విద్యా వైద్యం గృహాలను నిర్మించి ఎంతో మందిని ఆదుకున్నదన్నారు. అనంతరం ఫాదర్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా వీటిని పునరుద్ధరించాలని వారు కోరారు. అనంతరం ఆర్ఐ కిరణ్‌కు, వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దక్క, అలివేలమ్మ, నాగమ్మ, లక్ష్మీదేవి,తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లిలో విద్యుత్ కష్టాలకు తెర

విశాలాంధ్ర-బత్తలపల్లి: గత రెండు దశాబ్దాలుగా బత్తలపల్లి మండల కేంద్రంలో పట్టి పీడిస్తున్న విద్యుత్ సమస్యలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. వారం రోజుల్లో మొహరం పండుగ ఉన్న నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఆందోళనను గుర్తించిన విద్యుత్ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టారు. సమస్య తీవ్రతను తెలుసుకున్న బత్తలపల్లి తెదేపా యూనిట్ ఇన్‌చార్జి బత్తల మనోజ్, సమస్య పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టేలా చేశారు. బుధవారం అన్ని పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి, విద్యుత్ సరఫరాను మెరుగుపరిచారు. ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ అధికారి శివయ్య, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, లైన్‌మెన్ నాయక్, ఓనురప్ప తమ సహకారాన్ని అందించారు. స్థానిక ప్రజలు కూడా పనులకు పూర్తి మద్దతునిచ్చి, సహకరించారు. ఈ చర్యతో బత్తలపల్లి ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న విద్యుత్ అంతరాయాల నుండి ఉపశమనం పొందారు. పండుగల వేళ విద్యుత్ సరఫరా మెరుగుపడటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నూతన తహసీల్దార్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-చిలమత్తూరు: నూతన తహసీల్దార్‌గా విచ్చేసిన నటరాజ్ కు గురువారం జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల మాలతో సన్మానం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అనేక రెవెన్యూ సమస్యలు ఉన్నాయని వాటిని పార్టీ లకు అతీతంగా కుల మతాలకు అతీతంగా పరిష్కారం చూపాలని తహసీల్దార్ నటరాజ్ కు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్, జిల్లా కార్యదర్శి ఏవి రమణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అగ్గి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మూర్తి, తదిరలు పాల్గొన్నారు.

ఘనంగా విన్సెంట్ పెర్రర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-రొళ్ల: గ్రామీణ ప్రాంతాలలో పేదల జీవితాల్లో విద్యా, వైద్య, వ్యవసాయ రంగంలో విన్సెంట్ పెర్రర్ కృషి ఎంతో గొప్పదని, రోళ్ళ ఆర్.డి.టి ఏరియా టీం లీడర్ ఓబులేసు పేర్కొన్నారు. గురువారం రోళ్ళ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఆర్‌డిటి ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని అన్ని రంగాలలో విశేషంగా కృషి చేశాడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డప్ప,ఆర్డిటి సిబ్బంది హనుమంతరాయప్ప ఉపాధ్యాయులు మహాదేవప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

గుంతలో పడి పాడి ఆవు మృతి

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని వీరాపురం పంచాయతీ వెంకటాపురం గ్రామంలో మారెప్పకు చెందిన పాడి ఆవు బయోగ్యాస్ గుంతలో పడి గురువారం మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. దాదాపు రూ.80 వేలు విలువ చేసే పాడి ఆవు కుటుంబ పోషణ కోసం అప్పు చేసి నెల క్రితం కొనుగోలు చేశానని రైతు పన్నీరు పర్యాంతమయ్యారు.

ఆర్డీటీ సేవలను కొనసాగించాలి

విశాలాంధ్ర-గోరంట్ల: ఆర్డిటీ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడుగు బలహీన వర్గాలు పేద ప్రజలు విద్యార్థులు రైతులు అన్ని వర్గాల కోసం కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సేవలు అందిస్తూ ప్రతి ఒక్కరికి చేయూతనిస్తోందని ప్రభుత్వాలు కూడా చేయలేని విధంగా అభివృద్ధి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థను నిర్లక్ష్యంను నిరసిస్తూ మండలంలోని మహిళలు, వికలాంగులు పట్టణంలో ఆర్డిటి సంస్థను కాపాడాలని,ఎఫ్ ఆర్‌సిసీ కొనసాగించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం చేరుకొని ర్యాలీ నిర్వహించి,తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. మహిళలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 20, జూన్ 2025

ఆర్డీటీ సేవా కార్యక్రమాలను పునరుద్దించండి

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లిలో గల ఆర్‌డిటీ సంస్థ యొక్క సేవా కార్యక్రమాలను పునరుద్దించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ పట్టణంలోని శ్రీ సాయి రూరల్ విభిన్న ప్రతిభావంతుల మండల సమైక్య కమిటీ వారు ఆర్డిఓ మహేష్‌కు, తాసిల్దార్ సురేష్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ ఏర్పడి 50సంవత్సరాలు పైగా అయ్యిందని బడుగు బలహీన వర్గాల వారికి వెనుకబడిన వికలాంగుల అభివృద్ధి కొరకు ఎన్నో కార్యక్రమాలను ఆర్డిటి సంస్థ చేపట్టి వారి అభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు. మండల సమైక్య నాయకులు ఈశ్వరమ్మ,ఈశ్వర్ రెడ్డి,ఈశ్వరయ్య, నల్లప్ప,చంద్రయుడు, విష్ణుమూర్తి ,చంద్రశేఖర్, రేణుకమ్మ,కాంతమ్మ,కే సప్ప,ప్రభాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

టీసీలు ఇవ్వడానికి డబ్బులా..!

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణంలోనీ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు టీసీలు ఇవ్వడానికి డబ్బులు వసూలు చేస్తున్న హెడ్మాస్టర్ లపై వెనివెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయ అధికారిని సుజా తకు పిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మొండి నందకిషోర్ తదితరులు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో టీసీలు ఇవ్వడానికి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. డబ్బులు వసూలు చేస్తున్న పాఠశాల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు అశోక్,గుణవరన్,ప్రవీణ్,రవి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పాలు, బెడ్లు పంపిణీ

విశాలాంధ్ర-కణేకల్లు: ఆర్డిటి ఫాదర్ ఫెర్రర్ 13వ వర్ధంతి సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల ఆంజనేయులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల ఆంజనేయులు మాట్లాడుతూ ఫాదర్ ఫెర్రర్ ఆర్‌డిటి సంస్థతో అనంతపురం జిల్లాను ఎన్నో విధాలుగా అందుకున్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ఆడిటి సంస్థ ఉందన్నారు. అలాంటి ఆర్డిటి సంస్థకు సేవ చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చి జిల్లాలో ఆర్ డి టి సేవలు కొనసాగిచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చంద్రశేఖర్ నాయక్,జయ శ్రీ, అబ్దు సు సలాం, స్టాఫ్ నర్స్ పార్వతి రామసుబ్బమ్మ ,అన్నపూర్ణ తేజ. సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఫాదర్ ఫెర్రర్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ 19వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఉరవకొండలో వివిధ ప్రజా సంఘాలు, దళిత సంఘాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఫాదర్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్డిటి పరిరక్షణ జేఏసీ నాయకులు మీనుగా గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూ పేదల పాలిటి పెన్నిధి ప్రజల గుండెచప్పుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన కృషివలుడు ఫాదర్ ఫెర్రర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి ప్రసాద్, జై కిషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు, మాజీ సిడిపిఓ రామంజినమ్మ, కౌకుంట్ల రవి, ఆర్డిటి పరిరక్షణ సమితి నాయకులు చాబాల సర్పంచ్ జగదీష్, మాజీ ఎంపీపీ తిప్పయ్య, పాల్తూరు ఆనందరాజు, బెంజిమెన్, సూర్యనారాయణ, చంద్రశేఖర్, చెన్నప్ప సుబ్రహ్మణ్యం నాయక్, పెద్ద సంఖ్యలో ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి

విశాలాంధ్ర-యాడికి: నిరుపేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 16 వర్ధంతి సందర్భంగా గురువారం లయన్స్ సభ్యులు, మేధావులు, ఉపాధ్యాయులు ఆర్‌డిటి సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందున్న శ్రీ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎఫ్.సి ఆర్ పునరుద్ధించాలని ఆర్డిటి సిబ్బంది తహసిల్దార్ ప్రతాపరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు ,స్టాంప్ రైటర్ జూటూరు అబ్దుల్ రజాక్, లయన్స్ క్లబ్ సభ్యులు కులశేఖర్ నాయుడు, జాఫర్, జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్ లియో క్లబ్ సభ్యులు సురేష్, పీపుల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస యాదవ్, ఆర్డిటి సి ఓ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన : ఎంపీడీవో

విశాలాంధ్ర-నార్పల: మండల పరిధిలోని బొందల వాడ గ్రామం జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఎంపీడీవో మమత దేవి పరిశీలించారు. ఉపాధి హామీ పనుల్లో బొందలవాడ గ్రామంలో జరుగుతున్న హెచ్.ఎల్.సి కెనాల్ నుండి పొలాలకు నీరు వెళ్లే కాలువ (డిస్ట్రిబ్యూటరీ)లో పెరిగిన పిచ్చి మొక్కలు, కంపచెట్లు తొలగించడంతోపాటు పుడిక తీత పనులను ఉపాధి సిబ్బందితో కలిసి ఎంపీడీవో పరిశీలించి. ఉపాధిహామీ సిబ్బందితో మాట్లాడుతూ, ఎంతమంది ఉపాధి శ్రామికులు పనికి వస్తున్నారు. పనులు ఎంతవరకు వచ్చాయి. ఒక్కొక్క శ్రామికునుకి ఎంత కూలీ పడుతోంది అని విచారించి మాస్టర్లు పరిశీలించి తదితర విషయాలను ఉపాధి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, పనులు చేసే చోట ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఉపాధి శ్రామికులను ఎంపీడీవో మమతా దేవి, అడిగి తెలుసుకున్నారు.

వికసిత్ భారత్ సంకల్ప సభ

విశాలాంధ్ర-నార్పల: మండల పరిధిలోని నరేంద్ర మోడీ భారత దేశపు అమృతకాలం సూపరిపాలన పేదల సంక్షేమానికి11సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గుంజేపల్లి గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం కి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, వికసిత్ భారత్ సంకల్ప సభ యొక్క ముఖ్య ఉద్దేశం గురించి ప్రజలకి వివరించడం జరిగింది. అలాగే గ్రామ ప్రజలతో వికసిత్ భారత్ 2047 ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కడప జిల్లా ఇంచార్జ్ వెంకటేశ్వర రెడ్డి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, సింగనమల కన్వీనర్ రవిరాజా, బీజేవైఎం ఉపాధ్యక్షులు దామోదర్, మండల ఉపాధ్యక్షులు సుదర్శన్, వెంకటస్వామి, వినోద్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

విశాలాంధ్ర-గుంతకల్లు : ప్రతినిత్యం దైనిదిన జీవితంలో ఉరుకులూ పరుగుల జీవితంలో అస్తవ్యస్థానం గురవుతున్నటువంటి యువత యోగాను అలవాటు చేసుకోవడంతో మానసిక శాంతి పొందే అవకాశం ఉందన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమాదేవి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మానసిక శారీరక రుగ్మతులను రూపుమాపడానికి యోగ క్రియాశీలకంగా ఉపయోగపడుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉదయం 6 గంటలకు పట్టణంలో రైల్వే గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో మొదటి స్థానంలో ఏపీని నిలపలని లక్ష్యంతో ఆయనే స్వయంగా 21వ తేదీ విజయవాడలో జరుగుతున్న కార్యక్రమానికి స్వయంగా హాజరుకానున్నట్లు తెలిపారు. భారతదేశంలో యోగాకి అత్యంత ప్రాధాన్యత ఉందని, ఆ యోగా సాధించిన వ్యక్తులు నేటికీ పూజ్యులుగా భావించబడుతున్నారని తెలిపారు. ప్రజల పాల్గొనే స్థలంలో మునిసిపల్ కమిషనర్, ఎంపీడీవోలు ప్రజలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని ఆమె పేర్కొన్నారు.

ఆర్డీటీని కాపాడుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: రెండు తెలుగు రాష్ట్రాల్లో పేదల అభ్యున్నతికి ఐదు దశాబ్దాలకుపైగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్‌డిటి) ఎఫ్ సిఆర్‌ఏను పునరుద్ధరించి సంస్థను కాపాడాలని కోరుతూ గురువారం ఉరవకొండలో ఆర్డిటి పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తాసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డిటి పరిరక్షణ జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఆర్‌డిటి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావుల తోడ్పాటుతో పేదరిక నిర్మూలకనకు కృషి చేస్తున్న ఆర్టిటిని కాపాడుకోవాలన్నారు. ఒకవైపు విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తూ, మరోవైపు విదేశీ విరాళాలతో నడిచే సంస్థలను నిరోధించడం సహేతుకం కాదన్నారు. లౌకిక భావాలతో పేదరిక నిర్మూలన కోసం విదేశీ సంస్థలు, వ్యక్తులు విరాళలతో నిర్వహించే సంస్థల పట్ల కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరి అవలంభించడం దురదృష్టకరమన్నారు. అత్యంత వెనుకబడిన ప్రజల అభ్యున్నతి కోసం ఈ సంస్థ లాభాపేక్ష లేకుండా పని చేస్తోందని తెలిపారు. ఆర్ డి టి పరిరక్షణ జేఏసీ నాయకులు మీనుగా గోపాల్, తిప్పయ్య, ఆనంద్ రాజు, చాబాల సర్పంచ్ జగదీష్, విశ్రాంతి సిడిపిఓ రామంజినమ్మ, కౌకుంట్లరవి, చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం నాయక్, చెన్నప్ప, సూర్యనారాయణ, బెంజిమెన్, ఆర్‌డిటి ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో మహిళలు దళిత మరియు ప్రజాసంఘాల నాయకులు ఈ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కేంద్రం దిగొచ్చేదాకా ఉద్యమం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: రాయలసీమలో పేదల కోసం ఐదు దశాబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఆర్డిటి సంస్థకు విదేశీ నిధులు రావడానికి మార్గం సుగమం చేసేదాకా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య ప్రకటించారు. సేవ్ ఆర్డిటి నినాదంతో 15 రోజులుగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఐదు మండలాల పరిధిలో సుమారు 200 కిలోమీటర్ల పైగా పాదయాత్ర చేసిన తలారి రంగయ్య ముగింపు సభ బుధవారం కళ్యాణదుర్గంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైసీపీ నాయకులు నియోజకవర్గ వైసిపి కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామరెడ్డి, తలారి రంగయ్యలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్డిటి పరిరక్షణ కోసం కృషి చేయాల్సింది పోయి తమ ఆందోళనను అడుగడుగునా అడ్డుకున్నాయని మండిపడ్డారు. పోలీసులను అడ్డుపెట్టుకొని చివరి రోజున బహిరంగ సభను జరగకుండా అడ్డుకోవడం సిగ్గుచేటని ఇది పేదలకు మంచి జరగకూడదనే ఉద్దేశంతోనే అధికార పార్టీ చేసిన పన్నాగమని వాపోయారు. ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ చేసేదాకా పార్టీ తరపున ప్రజల ఆకాంక్షల మేరకు ఉద్యమాలు కొనసాగిస్తూనే ఉంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు చైర్ పర్సన్ బోయ గిరిజ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మహాలక్ష్మి శ్రీనివాసులు, ఉమామహేశ్వర్ నాయుడు బి తిప్పేస్వామి గోళ్ళ సూరి పార్టీ ప్రజా ప్రతినిధులు మండల కన్వీనర్లు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో ఆర్పీలకు 120 ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-అనంతపురం: నగరంలో గురువారం మెప్మా ఆధ్వర్యంలో ఆర్పీలకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, మెప్మా అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం 720 మంది ఆర్పీలకు ట్యాబ్‌లు మంజూరు కాగా, అనంతపురం నగరంలో 120 మందికి ఇవాళ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్పిలకు ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో మహిళలు అడుగు బయట పెట్టాలంటేనే భయపడే పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ఈరోజు వారు ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే అది సీఎం చంద్రబాబు వలనేనన్నారు. మెప్మాలో ఆర్పీలు గతంలో అన్ని మాన్యువల్‌గా తమ పని చేసేవారని ఇప్పుడు ట్యాబ్‌ల ద్వారా డిజిటలైజేషన్ అవుతుందని, పని వేగవంతంగా, సులభంగా మారుతుందన్నారు. ఒక్కో ట్యాబ్ 30 వేల రూపాయల ఖరీదు చేసి ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. ప్రతి ఇంట్లో ఒక్క ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని మహిళలు కూడా ఎంటర్ ప్రెన్యూర్ గా మారాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. మరోవైపు తల్లికి వందనం పథకం ద్వారా ఈరోజు ప్రతి ఇంట్లో సంతోషం కనిపిస్తోందన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా.. అందరికీ 15వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. అయితే మంత్రి నారా లోకేష్ పిల్లల నుంచి 2వేల తీసుకుంటున్నారంటూ విమర్శలు చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. మంత్రి నారా లోకేష్ ఒక క్రమశిక్షణ కల్గిన కుటుంబం నుంచి వచ్చారని ఆయనకు అవినీతి చేయాల్సిన అవసరం లేదన్నారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో చదివి.. ఎంతో క్రమ శిక్షణతో రాజకీయాలు చేస్తున్నారన్నారు. కేవలం పాఠశాల అభివృద్ధి కోసం మాత్రమే రూ.2వేల తీసుకుంటున్నారని ఈ పథకం పై విమర్శలు చేస్తే మహిళలే తగిన సమాధానం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి విశ్వజ్యోతి, సిటీ మిషన్ మేనేజర్ కాటమయ్య, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, నాగసుధ, కార్పొరేషన్ డైరెక్టర్లు పిఎల్‌ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ రిలే నిరాహార దీక్షకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.మహేంద్ర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలం నవజ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేల్ స్వామి దాస్, ఆంధ్రప్రదేశ్ సంచార జాతర సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసులు, పౌర హక్కుల సంఘం అనంతపురం జిల్లా నాయకులు వి ఆదినారాయణ, శిబిరానికి మద్దతు ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల పట్ల కార్మికుల బాగోగుల పట్ల నిర్లక్ష్యం వహించడం సిగ్గుచేటు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం వెంటనే తక్షణమే చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు న్యాయం చేయాలని రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కార్మికుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మిక సంఘాలను కలుపుకొని ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేయడమైనది. ఈ దీక్షలకు, గుంతకల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఫిరోజ్ ఖాన్ , ఎస్సీ ఎస్టీ జేఏసీ గుంతకల్ పట్టణ కార్యదర్శి జన్నే మస్తానయ్య, అంబేద్కర్ ధర్మ పోరాట సమితి నాయకులు వినోద్ కుమార్, మాతయ్య, వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ నాయకులు వీరేష్ కుమార్, కెవిపిఎస్ నాయకులు మద్దిలేటి, ఎమ్మార్పీఎస్ గుంతకల్ మండల ఉపాధ్యక్షులు జయరాం, డేనియల్ మాదిగ రామచంద్ర మాదిగలు పాల్గొన్నారు.

యోగాతో కార్మికుల ఆరోగ్యం పదిలం

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం యోగాంధ్ర కార్యక్రమం సిప్లాన్ డ్రగ్స్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ యోగాతో కార్మికుల ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ప్రజలందరి ఆరోగ్యం కోసం యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగా చేసుకోవాలన్నారు. డియంహెచ్ఓ మరియు యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డా.ఈబి.దేవి, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ప్రమోషన్ అధికారులు రవీంద్రనాథ్ రెడ్డి, భువనేశ్వరి, నిశాంత్, కాలుష్య నియంత్రణ అధికారి మునిప్రసాద్, కృష్ణారెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మురళీకృష్ణ, ఐటీ కన్సల్టెంట్ సాగర్, సిప్లాన్ డ్రగ్స్ సీనియర్ మేనేజర్ షేక్ మహ్మద్ ఇర్ఫాన్, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, యోగా మాస్టర్స్ పతంజలి రవి, గోవిందరెడ్డి, గురురాజా, కృష్ణవేణి పాల్గొని యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న యోగాంధ్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలు
ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

విశాలాంధ్ర-యాడికి: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ.బి. దేవి ఆదేశాల మేరకు ఆర్ఎంపి, పిఎంపీలు తమ దగ్గరికి వచ్చిన రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ పరమేశ్వర్ అన్నారు. యాడికి మండల కేంద్రంలోని చౌడేశ్వరి కాలనీలోని ప్రథమ చికిత్స కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపి, పిఎంపీలు, ఇంజెక్షన్లు గ్లూకోజులు ఎక్కించరాదని,తమ వద్దకు వచ్చిన రోగులకు పరీక్షించి ప్రథమ చికిత్స చేసి దగ్గర్లోని పి.హెచ్.సి లేదా ప్రభుత్వా సుపత్రికి రిఫర్ చేయాలి తప్ప ట్రీట్మెంట్ చేయకూ డదన్నారు.. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఆర్ఎంపీలు,పీఎంపీల వద్ద ట్రీట్మెంట్ తీసుకో వడం వారిని నమ్మి మోసపోవడం వల్ల వారికే నష్టం వాటిల్లుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీనివాసులు, సూపర్ వైజర్ రాంప్రసాద్ గౌడ్, హెల్త్ అసిస్టెంట్ మద్దిలేటి పాల్గొన్నారు.

ఆర్డీటీని కాపాడుకుందాం..

విశాలాంధ్ర-కణేకల్లు: రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం సమన్వయకర్త తలారి రంగయ్య చేపట్టినటువంటి సేవ్ ఆర్డిటి కార్యక్రమం ముగింపు రోజు గురువారం కనేకల్ మండలం నుండి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యక్రమము నందు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జడ్పిటిసి దాసరి పద్మావతి ,జిల్లా వైసీపీ పార్టీ ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న. జిల్లా కోశాధికారి పాటిల్ నాగిరెడ్డి ,కనేకల్ మండలం వైసిపి కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, వాణిజ్య విభాగంకార్యదర్శి ఎర్రగుంట రామిరెడ్డి, రాయదుర్గం నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ విభాగం అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు ,జక్కల వాడికి రమేష్. రాఘవరెడ్డి, తిమ్మారెడ్డి, పూల చర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల నిరసన

విశాలాంధ్ర-గుత్తి: మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షుడు రాజా, ఉపాధ్యక్షుడు మురళి ఆధ్వర్యంలో గురువారం ఇంజనీరింగ్ కార్మికులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బైకు ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ విగ్రహం కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజా, ఉపాధ్యక్షుడు మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలను తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, 21 వేతనం, సమాన పనికి సమాన వేతనం జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలు ఇవ్వాలని కోరారు. లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షుడు రాజా, ఉపాధ్యక్షుడు మురళి, ప్రధాన కార్యదర్శి రవి, సహాయ కార్యదర్శి నరసింహ, సహాయ కార్యదర్శి ఆది, ఇంజనీరింగ్ కార్మికులు, పారిశుద్ధ కార్మికుల అధ్యక్షుడు సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,సహాయ కార్యదర్శి సుంకన్న, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో మృతి చెందిన దేవా నరేష్‌కు నివాళి

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలం లోని మల్లాపల్లి పంచాయతీ పరిధిలో ఎం.కొత్తపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దేవా నరేష్ కుమార్ యాదవ్ గురువారం బోరుబావి పొలం వద్ద ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్‌తో మరణించారు. గురువారం తెలుగుదేశం పార్టీ జండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ తరపున కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు మరియు బాబుల్ రెడ్డి, నీరుగంటి చంద్ర, గోరంట్ల మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి,నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ నరేష్,షేక్ అజ్మతుల్లా,మాజీ కన్వనర్ సోమశేఖర్,దేవా నరసింహప్ప, దేవాంగం శ్రీనివాసులు, కురుబ మహేంద్ర,గిరిధర్ గౌడ్,బీరే వేణు రాయల్, నిడిమామిడప్ప, మల్లాపల్లి వెంకటరెడ్డి లు ఘన నివాళులు అర్పించారు, అలాగే టిడిపి నాయకులు కార్యకర్తలు తదీతరులు పాల్గొన్నారు.

గురువారం వారి స్వగ్రామం నందు వారి పార్థివదేహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి, హిందూపురం మాజీ పార్లమెంట్ సభ్యులు నిమ్మల కిష్టప్ప పూల మాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు,అలాగే గోరంట్ల మండల మాజీ కన్వీనర్ సుబ్రహ్మణ్యం, గోరంట్ల పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి, గోరంట్ల వార్డ్ మెంబర్ ఆగిశం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మండల ఉపాధ్యక్షునికి ఘన సన్మానం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణానికి చెందిన టీడిపి ముస్లీం మైనారిటీ నాయకులు, స్టోర్ డీలర్ షేక్ అజ్మతుల్లాకి మండల కార్పెంటర్స్ యూనియన్ నూతన ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా టీడీపీ మండల నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు అలాగే అబినందనలు తెలిపారు. నిమ్మల శ్రీధర్, శ్రీనివాసులు, మహేంద్ర, వెంకటేష్, మామిడి కాయల హరి ప్రసాద్‌లు పాల్గొన్నారు.

గ్రంథాలయ వార్షిక తనిఖీ

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ, కార్యదర్శి పి.రమ వార్షిక తనిఖీ నిమిత్తం సందర్శించారు. ఈ సందర్భంగా శాఖా గ్రంథాలయానికి సంబందించిన పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ పన్ను వివరాములు అడిగితెలుసుకొని పెండింగ్‌లో ఉన్న గ్రంథాలయ పన్ను బకాయిలు వెంటనే వసూలుచేయుటకు కృషి చేయవలెనన్నారు అనంతరం పాఠకులతో మాట్లాడుతూ గ్రంథాలయ పనితీరు, గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకములను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఆర్.మల్లికార్జున, గోపి, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

నిస్వార్థ సేవకుడు ఫాదర్ ఫెర్రర్

విశాలాంధ్ర-కొత్తచెరువు : కరువు జిల్లాలో బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాంతం నిస్వార్థ సేవకుడుగా మన్ననలు పొందిన ఆర్డీటి సేవా సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 18వ వర్ధంతి సందర్భంగా ఏరియా టీమ్ లీడర్ సంజీవరెడ్డి సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. గురువారం మండల కేంద్రమైన కొత్తచెరువులో నెహ్రూ సర్కిల్ నందు ఎఫ్‌సిఆర్‌ఏని పునరుద్ధరించుకుందాం, ఆర్డిటిని కాపాడుకుందాం అని శాంతియుతంగా మానవహారం నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి స్థానిక తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. మండలంలోని పలు గ్రామాలలో ఫాదర్ ఫెర్రర్ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుతున్నారు.

నూతన తహసీల్దార్‌ని కలిసిన కార్యకర్తలు

విశాలాంధ్ర-కణేకల్లు: గురువారం రోజున కనేకల్ మండలం కొత్తగా విచ్చేసినటువంటి ఎమ్మార్వో బ్రహ్మయ్యకు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. టీడీపీ నాయకులు కల్వకుర్తి సుదర్శన్, క్రాసింగ్ ఆది,ఎర్రగుంట వన్నారెడ్డి, వెంకటేశులు, మరియు కనేకల్ మండలం వైఎస్ఆర్సిపి నాయకులు మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మరేం పల్లి మారెన్న, పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ ఆలూరు చిక్కన్న, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వేమన్న, నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు దాసరి శీను ,మారంపల్లి మహేష్, ఆది సద్గురు జయరాం రెడ్డి, ఊడే గోళం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జయంతి

విశాలాంధ్ర-గుంతకల్లు: రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్ పట్టణంలో తిలక్ నగర్‌లో ఉన్న కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మహేంద్ర, షేక్ ఆలం నవాజ్, ఫిరోజ్ ఖాన్, నబి రసూల్, ఖాదర్ వలీ. నరసన్న. రామచంద్ర, శ్రీనివాసులు. ఎస్ కే జిలాని. వలి.ఏసన్న. కిష్టప్ప. శ్రీనివాసులు. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.